## 48- క్రయవిక్రయాలకు సంబంధించిన ఆదేశాలు

عن أبي هريرة ﵁ أن رسول الله ﷺ **مرّ على صُبْرة طعام فأدخل يده فيها فنالت أصابعه بللا، فقال: ما هذا يا صاحب الطعام؟ قال: أصابته السماء يا رسول الله، قال: افلا جعلته فوق الطعام كي يراه الناس؟ من غشّ فليس مني**

అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ఇలా ఉంది: (ఒకసారి) ప్రవక్త ﷺ ధాన్యాల కుప్ప నుండి దాటుతూ అందులో చెయ్యి వేయగా వేళ్ళకు పదును అంటింది. "**ఇదేమిటి ఓ వ్యాపారి?**" అని అడిగారు. 'వర్షం కురిసినందు వలన తడిసినవి (అయితే అవి క్రింద ఉంచాను) ప్రవక్తా' అని జవాబిచ్చాడు. "**వాటిని పైన ఎందుకు ఉంచలేదు. ప్రజలకు తెలిసిపోవును కదా, మోసము చేయువారు మాలోని వారుకాదు**" అని ప్రవక్త ﷺ స్పష్టం చేశారు. (ముస్లిం).

عن حكيم بن حزام ﵁ عن النبي ﷺ قال: **البيِّعان بالخيار ما لم يتفرّقا فإن صدقا وبيّنا بورك لهما في بيعهما وإن كذبا وكتما الحق محقت بركة بيعهما**

ప్రవక్త ﷺ ప్రవచించారని, హకీం బిన్ హిజాం రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: "**కొనుగోలు చేయు వ్యక్తి మరియు అమ్మకము చేయు వ్యక్తి (సరుకు నిరాకరించే హక్కు) ఇద్దరు విడిపోయేంత వరకు ఉంటుంది. ఇద్దరూ సత్యంపై ఉండి (లోపం లేక మరేదైనా అవసరమయిన విషయం) స్పష్టం చేసుకుంటే ఇద్దరికీ తమ సరుకులో శుభం కలుగుతుంది. ఒకవేళ ఇద్దరూ అసత్య వ్యవహారం చేసుకొని వాస్తవికతను కప్పి ఉంచితే ఇద్దరి సరుకుల్లో నుంచి శుభం నశించిపోతుంది**". (ముస్లిం).

### వ్యాపారంలో ప్రమాణం చేయుట నిషిద్ధం

عن أبي هريرة ﵁ قال: سمعت رسول الله ﷺ يقول: **الحلِفُ منفقة للسّلعة ممحقة للربح**

"**ప్రమాణంతో సరుకు అమ్ముడుబోతుంది కాని లాభాన్ని, శుభాన్ని**

**నశింపజేస్తుంది"** అని ప్రవక్త ﷺ చెప్పగా నేను విన్నాను అని అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (ముస్లిం).

عن ابي قتادة ﷺ أنه سمع رسول الله ﷺ يقول: **إيّاكم وكثرة الحلِف فإنه ينفق ثم يمحق**

**"చీటికీ మాటికీ ప్రమాణం చేయకండి. ఇది వృద్ధి పరిచేదిగా కనిపించినా, చివరికి నష్టపరుస్తుంది"** అని ప్రవక్త ﷺ చెప్పగా అబూ ఖతాద రజియల్లాహు అన్హు విన్నట్లు ఉల్లేఖిస్తున్నారు. (ముస్లిం).

## విశేషాలుః

1- కొనుగోలు, అమ్మకంలో మోసం చేయుట నివారించబడింది. అది పెద్ద పాపాలలో ఒకటి.

2- కొనుగోలు చేసిన వ్యక్తి అమ్మకం చేసిన వ్యక్తి మధ్య సరుకు వెనక్కి ఇచ్చే తీసుకునే హక్కు ఇద్దరు విడిపోయే వరకు ఉంటుంది.

3- సరుకు విక్రయించడంలో ప్రమాణం చేయుట నివారించబడింది. అది వ్యాపారంలో శుభాన్ని నశింపజేస్తుంది.